**పత్రికా ప్రకటన**


సమాచార విభాగము, కేంద్రీయ కార్యాలయము **భారతీయ రిజర్వ్ బ్యాంక్**

ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబయి-400001 వెబ్ సైట్ : www.rbi.org.in

ఫోన్: 91 22 2266 0502 ఇ-మైల్ : helpdoc@rbi.org.in

ఫ్యాక్స్: 91 22 2266 0358


---

ఆగస్ట్ 30, 2016

## భారతీయ రిజర్వ్ బ్యాంక్
## బ్యాంకులకు హింది వ్యాసరచన పోటీ - 2016-17
## (Inter-bank Hindi Essay competition-2016-17)

బ్యాంకింగ్ అంశాలపై హిందీలో వ్రాయడాన్ని ప్రోత్సహించేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్, ప్రతి సంవత్సరం బ్యాంకులకు హిందీలో వ్యాసరచన పోటీ నిర్వహిస్తుంది. అందరు అధికారులు, ఉద్యోగులు (రాజ్‌భాషా అధికారులు, అనువాదకులు తప్ప) ఈ పోటీలో పాల్గొనవచ్చు. తదనుసారంగా, 2016-17 సవత్సరం పోటీకై ఎంపిక చేసిన మూడు విషయాలు ఈక్రింద ఇవ్వబడ్డాయి:-

| | |
|---|---|
| 1. | బ్యాంకింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా సవాళ్ళు (वैश्विक चुनौतियां ) మరియు భారత దేశంలో బ్యాంకుల ఏకీకరణం, విలీనం |
| 2. | బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న సైబర్ క్రైమ్, మరియు దాని నివారణకు ఉపాయాలు |
| 3. | ఇండియాలో తయారు చెయ్యాలా కాక ఇండియాకొరకు తయారుచెయ్యాలా |

పాల్గొనగోరేవారు పైన ఏదేని ఒక విషయంపై వ్యాసం పంపవచ్చు. దాఖలు చేయవలసిన ఆఖరు తేదీ నవంబర్ 30, 2016 (బుధవారం).

పోటీ నిబంధనలు అనుబంధం ‘A’ లో ఇవ్వబడ్డాయి. పాల్గొనే అధికారులు, ఉద్యోగులు సమర్పించవలసిన ధృవపత్రం నమూనా, అనుబంధం ‘B’ లో ఇవ్వబడింది. ప్రభుత్వ బ్యాంకులు (RRBల తో సహా) మరియు ఆర్థిక సంస్థలు, ఈ సర్క్యులర్‌లోని విషయాలు వారి ఉద్యోగుల దృష్టికి తేవలసినదిగా కోరడమైనది. బహుళ ప్రాచుర్యం కోసం, పై పోటీగురించి వారి సంస్థా పత్రికలలో/హిందీ సంచికలలో ప్రచురించడమేగాక వారి వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచవలెను.

అజిత్ ప్రసాద్

అసిస్టెంట్ అడ్వైజర్

పత్రికా ప్రకటన: 2016-2017/540

**అనుబంధం ‘A’**

**భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తున్న**

**ఇంటర్-బ్యాంక్ హిందీ వ్యాస రచన పోటీ – నిబంధనలు**

1. ఈ పోటీ, ప్రభుత్వ బ్యాంకులు (వారిచే నిర్వహించబడుతున్న ప్రాం తీయ గ్రామీణ బ్యాంకులతో సహా), ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, భారతీయ రిజర్వ్ బ్యాంకులలో పనిచేస్తున్న అందరు అధికారులు/ఉద్యోగుల కొరకు. **రాజ్‌భాషా అధికారులు, అనువాదకులు ఈ పోటీలో పాల్గొనరాదు.**
2. వ్యాసం 3000-4000 పదాలు మించరాదు. ఈ పరిమితి పాటించబడుతుంది. ఈ పరిమితిని ఉల్లంఘించిన అభ్యర్థులు పోటీలో అనర్హులుగా పరిగణించబడతారు.
3. వ్యాసం హిందీలో క్వార్టో సైజ్ కాగితంపై ఒకేవైపు టైప్ చేయబడి ఉండాలి. చేతితో వ్రాసిన వ్యాసాలుకూడా, అవి చదవడానికి వీలుగా స్పష్టంగా వ్రాసి ఉంటే స్వీకరించబడతాయి.
4. పోటీ మాతృభాష అనుసారంగా (i) హిందీ భాష వారికి (ii) మరాఠీ, పంజాబీ, మరియు గుజరాతీ భాషలవారికి (iii) ముందు తెలిపిన (i), (ii) వర్గాలను మినహాయించి ఇతర భాషలు మాట్లడేవారికి, వేరువేరుగా నిర్వహించబడుతుంది. **పాల్గొనే వారు, వారి ఇష్టానుసారం, పైన మూడు విషయాల్లో ఏదేని ఒక దానిపై వ్యాసం పంపవచ్చు.** ప్రతీ వర్గంలోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడతాయి.
5. **దయచేసి, హిందీలో వ్రాసిన వ్యాసాలే స్వీకరించబడతాయని గుర్తుంచుకోండి.**
6. ప్రథమ బహుమతి ₹ 11,000; ద్వితీయ బహుమతి ₹ 7,000; తృతీయ బహుమతి ₹ 5,000.
7. పోటీ ఫలితాలు బ్యాంక్ యొక్క ప్రధాన కార్యాలయానికి మాత్రమే తెలియచేయబడతాయి. వారు వారి ఉద్యోగులందరికి ఫలితాలు తెలియబరచాలి. విజేతలకు మాత్రం వ్యక్తిగతంగా తెలియజేయబడుతుంది.
8. **పాల్గొనేవారు, వారి బ్యాంక్ ద్వారా, జతచేసిన ఫార్మ్‌లో, వారి మాతృభాష తెలియచేస్తూ, వ్యాసం వారి స్వంతమనీ, ఇతర ప్రచురణలకు, పోటీలకు పంపలేదని ప్రమాణపత్రం సమర్పించాలి.**
9. **వ్యాసంలో ఎక్కడా వారి పేరుగాని, చిరునామా గానీ వ్రాయరాదు. రాసినచో వారి ఎంట్రీ స్వీకరించబడదు.**

10. వ్యాసంలో కొటేషన్‌లు ఉదహరించినట్లయితే, వాటి రచయిత పేరు తెలియచెయ్యడం అవసరం.
11. **వరుసగా మూడు సార్లు బహుమతి అందుకొన్న వ్యక్తులకు, నాలుగవసారి బహుమతి కాకుండా, ఒక విశేషమైన యోగ్యతాపత్రం జారీచేయబడుతుంది.** ఐదవ సంవత్సరం నుండి వారు పోటీలోబహుమతి పొందడానికి అర్హులౌతారు.
12. పోటీకి సంబంధించి రిజర్వ్ బ్యాంక్‌దే తుది నిర్ణయం, పాల్గొనేవారు దానికి బద్ధులై ఉండవలెను.
13. వ్యాసాలు పంపడానికి ఆఖరు తేదీ **నవంబర్ 30, 2016 (బుధవారం)**
14. పోటీలో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు వారి వ్యాసాలను, వారి కార్యాలయ ముఖ్య అధికారి ధృవీకరణతోబాటు ఈ క్రింది చిరునామాకు పంపవలెను:

**జనరల్ మానేజర్**

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

**రాజ్‌భాషా విభాగ్, కేంద్రీయ కార్యాలయము,**

**సి 9, 2 వ అంతస్తు, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్**

**బాంద్రా (ఈస్ట్), ముంబై -400 051**

15. విజేతలకు రిజర్వ్ బ్యాంక్ వార్షిక రాజ్‌భాషా బహుమతుల వితరణ ఉత్సవంలో బహుమతులు అందచేయబడతాయి. **ఉత్సవానికి హాజరైన విజేతలు వారి బ్యాంకులచే, డ్యూటీలో ఉన్నట్లుగా పరిగణించబడతారు.**
16. బహుమతులు గెలిచిన వ్యాసాలపై రిజర్వ్ బ్యాంక్ సర్వ హక్కులు కలిగి ఉంటుంది. **బహుమతి గ్రహీతలు, ఆ వ్యాసాలను ఇతరత్రా ప్రచురింపరాదు.**

**అనుబంధం 'B'**

**<u>ప్రమాణపత్రం నమూనా</u>**

నేను __________(పూర్తి పేరు) ఈ క్రింది విధంగా ప్రమాణంచేస్తున్నాను:

నేను ______________________________________________________________________

______________________________________________________________________________

**(**పిన్ కోడ్‌తో సహా బ్యాంక్ మరియుశాఖ యొక్క పూర్తి చిరునామా*

_______సంవత్సరాలనుండి ______________హోదాలో పనిచేస్తున్నాను. నా మాతృభాష ____________.

భారతీయ రిజర్వ్  బ్యాంక్ నిర్వహిస్తున్న ఇంటర్-బ్యాంక్ వ్యాస రచన  పోటీ 2016-17 కి పంపుతున్న వ్యాసం నా స్వంతం మరియు ఏ ఇతర పోటీలకు లేక ప్రచురణకు పంపబడలేదు.

సంతకం:

ప్రదేశం:

తేదీ:

| | |
|---|---|
| ఇంగ్లీష్‌లో పేరు | |
| టెలిఫోన్/మొబైల్ నంబరు | |
| కార్యాలయం  ఫోన్ నంబర్/ఫ్యాక్స్ నంబర్ | |
| ఇ-మైల్ అడ్రెస్ | |

*పోటీ ఫలితాలు ప్రకటించిన తరువాత మీ చిరునామా మారినట్లయితే, దయచేసి మా ఇ-మైల్ అడ్రెస్ rajbhashaco@rbi.org.in కు తెలియజేయవలెను.

______________________________________________________________________

Mr/Ms/Mrs ________________________(పూర్తి పేరు) మా బ్యాంక్ ఉద్యోగి.

ధృవీకరిస్తున్న అధికారి సంతకం_______________

అధికారి పూర్తి పేరు:_____________

హోదా:______________________________

తేదీ:_________________________________

ఫ్యాక్స్ నంబర్:_________________

ఫోన్ నంబర్:_________________________

బ్యాంక్ స్టాంప్